# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE


Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 131 | ఆదివారం | 24-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938





## సత్య దేవ్ వైల్డ్ యాక్షన్ మోడ్




డిఫరెంట్ కథలతో, స్పెషల్ క్రేజ్ పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకుల్లో వెర్సటైల్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్.. త్వరలో మహేశ్ బాబు నిర్మాణంలో 'రావు బహదూర్' చిత్రంతో వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. ఇంతలోనే మరో మూవీని ప్రకటించి అందరిని ఆశ్చర్యపరిచాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్ కూడా రివీల్ చేశాడు హీరో. సత్యదేవ్ కెరీర్‌లో 16వ చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ మూవీకి 'సమవర్తి' అనే క్యాచీవ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కొందరు వ్యక్తులు కత్తులు, వెపన్స్‌తో సత్యను చుట్టుముట్టగా.. చెవిలో హెడ్ ఫోన్స్, నోట్లో బీడీతో నుదుటిపై గాటుతో చేతులు కట్టుకుని కూల్ మాస్ ఇంటెన్స్‌గా చూస్తున్న సత్యదేవ్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. కాగా.. ఈ చిత్రానికి అజయ్ నాగ్ దర్శకత్వం వహిస్తుండగా.. వైల్డ్ యాక్షన్ అడ్వెంచర్‌గా రుద్ర పిక్చర్స్, పంచభూత క్రియేషన్స్ బ్యానర్‌పై శశిధర్ రెడ్డి, శివ చరణ్ రెడ్డి నిర్మిస్తున్నారు. సింజిత్ ఎర్రమల్లి మ్యూజిక్ అందిస్తున్న ఈ మూవీ పాన్ ఇండియా భాషల్లో రూపొందుతోండగా త్వరలో రిలీజ్ అప్డేట్ ఇవ్వనున్నారు మేకర్స్.

## 'డ్రాగన్ 2' మాస్టర్ ప్లాన్ లీక్!




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్-ఇండియా చిత్రం 'డ్రాగన్'. ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలను ఆకాశానికి ఎత్తేసిన ఈ సినిమా, లేటెస్ట్ గా విడుదలైన గ్లిమ్స్ తో ఆ హైప్ ను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్ళింది. ముఖ్యంగా తారక్ మాస్ లుక్, డార్క్ టోన్, మైండ్ బ్లోయింగ్ విజువల్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. దీంతో యూట్యూబ్ లో 24 గంటల్లోనే ఏకంగా 64 మిలియన్ వ్యూస్ సాధించి ఆల్ టైం రికార్డ్ సెట్ చేసింది. ఇదిలా ఉంటే, ఇప్పుడు 'డ్రాగన్ పార్ట్ 2' గురించి ఫిలిం నగర్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ సినిమా రెండు భాగాలుగా రానుందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది.

'డ్రాగన్' కథ చాలా పెద్ద స్థాయిలో ఉండడంతో ప్రశాంత్ నీల్ దీనిని రెండు భాగాలుగా తెరకెక్కించాలని ఫిక్స్ అయినట్లు టాక్. అయితే ఈసారి 'సలార్' మూవీలా కాకుండా ఒక పక్కా ప్లాన్ వేస్తున్నాడట నీల్, 'సలార్' సినిమాను రెండు భాగాలుగా ప్రకటించిన ప్రశాంత్ నీల్, మధ్యలో ఎన్టీఆర్ తో 'డ్రాగన్' ను సెట్స్ పైకి తీసుకెళ్ళాడు. కానీ, 'డ్రాగన్' పార్ట్స్ మధ్య మాత్రం ఎలాంటి గ్యాప్ ఇవ్వకూడదని డిసైడ్ అయ్యాడట. అందుకే, పార్ట్ 1 తో పాటే పార్ట్ 2 కి సంబంధించిన షూటింగ్ ను కూడా సమాంతరంగా పూర్తి చేస్తున్నట్లు సమాచారం.

చాలా తక్కువ గ్యాప్ లోనే 'డ్రాగన్ 2' ని థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ చూస్తున్నారు. డ్రాగన్ పార్ట్ 1: జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. డ్రాగన్ పార్ట్ 2: కేవలం ఆరు నెలల వ్యవధిలోనే, అంటే డిసెంబర్ 2027 లోనే రిలీజ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమా ఫస్ట్ పార్ట్ ఆఫ్ఘనిస్తాన్ బ్యాక్ డ్రాప్ లో సాగనుండగా, సెకండ్ పార్ట్ మాత్రం ఇంటర్నేషనల్ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్ అయిన 'గోల్డెన్ ట్రయాంగిల్' నేపథ్యంలో ఉండబోతోంది. అన్నట్టు.. పార్ట్ 1 కోసం బాగా బరువు తగ్గిన ఎన్టీఆర్, పార్ట్ 2 కి వచ్చేసరికి కథ డిమాండ్ మేరకు మళ్ళీ బల్క్ లుక్ లోకి మారనున్నట్లు గట్టిగా టాక్ వినిపిస్తోంది. మరి ప్రశాంత్ నీల్ సృష్టించబోయే ఈ డ్రాగన్ సామ్రాజ్యం బాక్స్ ఆఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను వేటాడనుందో చూడాలి!

## 'గాయపడ్డ సింహం' ఓటీటీ రిలీజ్




టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో నటించిన లేటెస్ట్ క్రేజీ కామెడీ ఎంటర్‌టైనర్ 'గాయపడ్డ సింహం'. కొత్త దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించిన ఈ ఇంట్రెస్టింగ్ కామెడీ స్పూఫ్ డ్రామా.. ప్రమోషన్స్‌తో మంచి హైప్ క్రియేట్ చేసుకున్న, ఆడియన్స్‌ను మెప్పించే బలమైన కంటెంట్ లేకపోవడంతో, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఊహించని విధంగా డిజప్పాయింట్మెంట్‌నే మిగిల్చింది. థియేట్రికల్ రన్ త్వరగానే ముగిసిపోవడంతో, ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకుని ఆడియన్స్ ముందుకు తెచ్చేసింది. కాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం మే 22, 2026 అధికారికంగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న యూజర్లు అందరూ ఇంట్లోనే కూర్చుని ఈ వీకెండ్‌లో ప్రశాంతంగా ఈ కామెడీ స్పూఫ్ డ్రామాను వీక్షించవచ్చు. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్‌తో పాటు ఒకప్పటి టాలీవుడ్ స్టార్ హీరో, వర్సటైల్ యాక్టర్ జేడీ చక్రవర్తి ఒక కీలక పాత్రలో నటించడం విశేషం. సప్త అశ్వ మీడియా వర్క్స్.. జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఓటీటీలో ఒకసారి ట్రై చేయవచ్చు.

## ఆయన కళ్లు అంటే నాకు ఇష్టం




టాలీవుడ్‌కు చెందిన ఆ హీరో కళ్లు, ఆయన నటన అంటే నాకు చాలా ఇష్టం అంటుంది హీరోయిన్ అవికాగోర్. 'చిన్నారి పెళ్లి కూతురు' సీరియల్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ అమ్మడు.. 'ఉయ్యాల జంపాల' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తన పెళ్లి తర్వాత ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన అవిక.. రీసెంట్‌గా 'అగ్లీస్టోరీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి పర్వాలేదనిపించుకుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. 'మీ జీవితకాలంలో ఒకే హీరోతో కేవలం మూడు సినిమాలు చేసే అవకాశం వస్తే, మీరు ఎవరిని ఎంచుకుంటారు?' అని యాంకర్ ప్రశ్నించగా.. ఆలోచించుకోకుండా నేచురల్ స్టార్ నాని పేరు చెప్పింది ఈ బ్యూటీ. 'ఆయన కళ్ళు, ఆయన భావాలను వ్యక్తపరిచే విధానం, ప్రతీదానిలో ఎంతో డెప్త్ ఉంటుంది. ఆయన నటనలో ఎన్నో కోణాలు ఉన్నట్లు అనిపిస్తుంది. నాకు అలాంటి నటన అంటే చాలా ఇష్టం. ఆ హీరోతో సినిమా చేయడానికి అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను' అని తెలిపింది.

## థియేటర్లలో మళ్లీ 'రాక్‌స్టార్' రచ్చ

సమ్మర్‌లో పెద్ద సినిమాలేవి విడుదలకు లేకపోవడంతో టాలీవుడ్‌లో రీ-రిలీజ్‌ల ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల పాత సూపర్ హిట్ చిత్రాలను మళ్లీ వెండితెరపై చూసేందుకు అభిమానులు ఎంతగానో ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే, ప్రిన్స్ మహేశ్ బాబు కెరీర్‌లో కల్ట్ క్లాసిక్ చిత్రంగా నిలిచిన '1 నేనొక్కడినే' మళ్లీ థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమైంది. ఈ సినిమాను అత్యాధునిక 4కే అల్ట్రా హెచ్‌డీ వెర్షన్‌లో, అద్భుతమైన సౌండ్ క్వాలిటీతో ప్రపంచవ్యాప్తంగా భారీగా రీ-రిలీజ్ చేయబోతున్నారు.

లెజెండరీ యాక్టర్, సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా మే 31న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ 4కే రీ-రిలీజ్ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. యూట్యూబ్‌లో ఈ ట్రైలర్ చూసిన అభిమానులు రాక్‌స్టార్ గౌతమ్ ఈసారి థియేటర్లను తగలబెట్టడం ఖాయం అంటూ కామెంట్లు పెడుతున్నారు.




క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో 2014 సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం, అప్పట్లో తెలుగు ప్రేక్షకులకు సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ అనుభూతిని పరిచయం చేసింది. ఆ సమయంలో కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించనప్పటికీ, కాలక్రమేణా టాలీవుడ్ హిస్టరీలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ మైండ్-గేమ్ థ్రిల్లర్‌గా, కల్ట్ క్లాసిక్‌గా గుర్తింపు తెచ్చుకుంది. మహేశ్ బాబు ప్రదర్శించిన అద్భుత నటన, క్లిష్టమైన స్క్రీన్‌ప్లే సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్లాయి.

ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ (టాలీవుడ్ డెబ్యూ) కథానాయికగా నటించగా, మహేశ్ తనయుడు గౌతమ్ ఘట్టమనేని చైల్డ్ ఆర్టిస్ట్‌గా చిన్నప్పటి మహేశ్ పాత్రలో కనిపించి మెప్పించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 131 | ఆదివారం | 24-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938







# కంగనా రనౌత్

## సీక్రెట్ మ్యారేజ్ చేసుకుందా?



బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు, అంటే మంగళసూత్రం.

సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. "కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?", "సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?", "మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?" అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.

సినీ ఇండస్ట్రీలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచడం కొత్త విషయం కాదు. చాలామంది నటీనటులు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా వివాహంకి సంబంధించిన వార్తలతో అభిమానులకు షాక్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీంతో కంగనా విషయంలో కూడా అలాంటిదే జరిగి ఉంటుందా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ప్రస్తుతం ఈ వార్తలపై కంగనా రనౌత్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. అందువల్ల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాగానాలుగానే భావించాలి. ఆమె మెడలో కనిపించిన మంగళసూత్రం నిజంగా వ్యక్తిగత జీవితానికి సంబంధించినదా, లేక ఏదైనా సినిమా లేదా ఇతర కారణమా అన్న విషయం అధికారిక స్పష్టత వచ్చే వరకు సస్పెన్స్‌గానే మిగిలే అవకాశం ఉంది.

# ప్రభాస్‌పై వివేక్ ఒబెరాయ్

## ప్రశంసల వర్షం




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో పూర్తి బిజీగా ఉన్నారు. ఒకవైపు అభిమానుల అంచనాలకు తగ్గట్టుగా కొత్త కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న ఆయన, మరోవైపు భారీ ప్రాజెక్టుల చిత్రీకరణలను సమాంతరంగా పూర్తి చేస్తూ కెరీర్‌లో వేగాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో రెండు ప్రతిష్టాత్మక చిత్రాలు ఉండటం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న స్పిరిట్' చిత్రం ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ఆసక్తికర ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలుస్తోంది. మరోవైపు దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్న 'ఫౌజి' చిత్రంలో కూడా ఆయన నటిస్తున్నారు. ఈ రెండు చిత్రాల చిత్రీకరణలు ఒకేసారి కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభాస్ తన సమయాన్ని ఎంతో జాగ్రత్తగా నిర్వహిస్తున్నట్లు సమాచారం.

ఈ క్రమంలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రభాస్ ఎంత పెద్ద స్టార్ అయినప్పటికీ ఆయనలో ఎలాంటి గర్వం ఉండదని వివేక్ తెలిపారు. తీవ్ర ఎండలు ఉన్నా కూడా ఎలాంటి అలసట చూపకుండా చిత్రీకరణల్లో పాల్గొంటారని ఆయన ప్రశంసించారు. చిత్రీకరణ ప్రదేశంలో ప్రభాస్ అందరితో చాలా స్నేహపూర్వకంగా ఉంటారని, సెట్‌లో పనిచేసే ప్రతి ఒక్కరిని సమానంగా గౌరవిస్తారని వివేక్ వెల్లడించారు. అంతేకాకుండా తన బృందం కోసం రుచికరమైన వంటకాలను కూడా ప్రత్యేకంగా తీసుకువస్తారని చెప్పారు. సహజ స్వభావం, వినయపూర్వక వ్యవహారం కారణంగా ప్రభాస్‌తో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రభాస్ రెండు సినిమాలకు సంబంధించిన తేదీలను సమన్వయం చేసుకుంటూ ఒక షూటింగ్ లొకేషన్ నుంచి మరో షూటింగ్ లొకేషన్‌కి ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రెండు చిత్రాల్లో ఆయన పాత్రల రూపాలు పూర్తిగా భిన్నంగా ఉండటంతో వాటికి తగినట్లుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. భారీ ప్రాజెక్టులు, విభిన్న పాత్రలు, బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రభాస్ తన క్రమశిక్షణను కొనసాగిస్తూ ముందుకు సాగుతుండటం అభిమానులను మరింత ఆకట్టుకుంటోంది. ఆయన నుంచి రాబోయే చిత్రాల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఏడ్చి ఏడ్చి విసిగిపోయా

## ఇక నోరు మూసుకునేది లేదు

## : విష్ణుప్రియ ఫైర్!



నటీనటుల క్యారెక్టర్‌ను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిపై యాంకర్, నటి విష్ణుప్రియ భీమనేని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై నిరంతరం తప్పుడు ప్రచారం చేస్తూ, అసభ్యకరంగా మాట్లాడుతున్న ప్లే లైక్ ఇంకాగ్నిటో' అనే యూట్యూబ్ ఛానల్‌పై ఆమె హైదరాబాద్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారని ఆమె అన్నారు.

విష్ణుప్రియ భీమనేని మాట్లాడుతూ "మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చాము, ఎఫ్ఐఆర్ నమోదైంది. యాక్షన్ తీసుకోబోతున్నారు. వి ఆర్ సో గ్రేట్‌ఫుల్!. 'ఇంకాగ్నిటో' అనే యూట్యూబ్ ఛానల్ ఉంది. తను ఒక అమ్మాయి అయ్యుండి, వేరే ప్రతి సెలబ్రిటీ అమ్మాయిల మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతుంది. అందుకే నేను ఆమె మీద ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలి అనుకున్నా, తనే కాదు, ఇంకా చాలా మంది ఉన్నారు. వాళ్ళందరికీ కూడా ఇది ఒక ఇన్ఫర్మేషన్‌గా చెప్తున్నాను; మీరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే మీ ఛానల్ మీద స్ట్రైక్ పడేటట్టు, మీ మీద ఖచ్చితంగా చర్యలు తీసుకునేటట్టు చేస్తాం. ఎప్పుడో యాక్షన్ తీసుకోవాలి, కానీ చాలా రోజులు వెయిట్ చేసి, చాలా నిందల తర్వాత, చాలా నెగిటివ్ బ్యాడ్ పబ్లిసిటీ, రాంగ్ పబ్లిసిటీ, రాంగ్ ఇన్ఫర్మేషన్ అది కరెక్ట్ ఇన్ఫర్మేషన్ లాగా రాంగ్ ఇన్ఫర్మేషన్ ఆడియన్స్‌కి ప్రొజెక్ట్ చేస్తున్నందుకు, కొన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో అలా రాంగ్‌గా చేస్తున్న వాళ్ళ మీద ఈ కంప్లైంట్.

మేము ఈ ఎంటర్టైన్మెంట్ ఫీల్డ్‌కి వచ్చింది జనాల్ని ఎంటర్టైన్ చేయడానికి, ఆనందపరచడానికి. వాళ్ళు ఉన్న బాధల్లో ఒక ఫైవ్ మినిట్స్ గానీ, 10 మినిట్స్ గానీ మా కంటెంట్ చూసి వాళ్ళు ఎంజాయ్ చేయాలని. నిజంగా తప్పులైనప్పుడు నిందించండి, ఖండించండి; తలదించుకుని ఎన్నైనా మాటలు పడతాము. తప్పు కానివి క్యారెక్టర్ అస్సాసినేట్ చేస్తూ, "డబ్బుల కోసం శరీరం అమ్ముకుంటుంది" ఇలాంటి వర్డ్స్.. అది కూడా కొంతమంది పెద్ద పెద్ద వాళ్ళు మాట్లాడుతున్నారు పెద్ద పెద్ద ఛానల్స్ లో! ఓకే ఫైన్. ఇంకా ఎన్ని రోజులు ఇలా నోరు మూసుకొని ఉంటాను? ఒక్కసారైనా నాకోసం నేను నించొని.. నాకోసమే కాదు, ఇంకా వేరే ఏ ఆడపిల్లల గురించి ఎలా పడితే అలా, ఎవరు పడితే ఎవరైనా మాట్లాడకూడదని ఈ డెసిషన్ తీసుకుంటున్నాను. ప్రస్తుతానికి అయితే ఒక్కరితో స్టార్ట్ చేశాము. ఇక ముందు ఎవరు ఇలా చేసినా మీ ఛానల్స్ మీద స్ట్రైక్స్ పడేలా, కఠిన చర్యలు తీసుకునేలా ముందుకు వెళ్తాం" అని విష్ణుప్రియ హెచ్చరించారు.

# సినీ-చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 131 | ఆదివారం | 24-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938




BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## ఆగిపోయిన బాలయ్య - వివేక్ ఆత్రేయ మూవీ





నందమూరి బాలకృష్ణ – వివేక్ ఆత్రేయ కాంబోలో ఓ సినిమా స్టార్ట్ కానున్నట్లు గత కొంతకాలంగా పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. ఈ సినిమా ఏకంగా రెండు భాగాలుగా రూపొందనున్నట్లు, దీనిని మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్నట్లు, అలాగే దసరా తర్వాత నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభం కానున్నట్లు ప్రచారం జరిగింది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోయినా వార్తలు పెద్ద ఎత్తున రావడంతో ఈ కాంబో దాదాపు ఫిక్స్ అయిందని అభిమానులు కూడా భావించారు. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ కాంబో మూవీ క్యాన్సిల్ అయినట్లు తెలుస్తోంది.

అయితే ఈ సినిమా ఆగిపోవడానికి గల అసలు కారణాలు మాత్రం ఇంకా బయటకు రాలేదు. ఇక బాలయ్యతో సినిమా ఆగిపోవడంతో దర్శకుడు వివేక్ ఆత్రేయ ఇప్పుడు మాస్ మహారాజా రవితేజపై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇందులో భాగంగా తాజాగా ఆయన రవితేజకు ఓ కథ వినిపించగా, ఆ స్టోరీ ఈ మాస్ హీరోకు బాగా నచ్చడంతో వెంటనే వివేక్ దర్శకత్వంలో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అలాగే ఈ చిత్రాన్ని కూడా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## 'పెద్ది'లో 'చికిరి' పాటకు మార్పులు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటించిన 'పెద్ది' చిత్రం జూన్ 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కించిన ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తైనట్లు సమాచారం. ఈ చిత్రం మూడు గంటలకు పైగా నిడివితో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు టాక్ వినిపిస్తోంది.

అయితే సెన్సార్ బృందం సినిమాలోని కొన్ని పదాల విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా 'చికిరి' పాటలోని "సరుకు సామాన్ " అనే పదాన్ని మార్చాలని సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) సూచించినట్లు సమాచారం. దీంతో థియేటర్లలో ఈ పాట ప్రసారం సమయంలో ఆ లైన్ స్థానంలో కొత్త పదం లేదా కొత్త లిరిక్ వినిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అంశం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి 'పెద్ది' ఆ అంచనాలను అందుకుని బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.


## కేన్స్ వేడుకల్లో ఐశ్వర్యరాయ్



ప్రపంచ ప్రఖ్యాత కేన్స్ చలనచిత్రోత్సవంలో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. ఈ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు దశకు చేరుకున్న సమయంలో ఆమె ఎంట్రీ ఇవ్వడంతో అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'లోరియల్' ప్రతినిధిగా హాజరైన ఐశ్వర్యరాయ్, ఈసారి ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన స్కల్ప్చరల్ గౌన్‌లో మెరిసిపోయి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇక ఐశ్వర్యరాయ్ కోసం అమిత్ అగర్వాల్ ఈ ఏడాది 'లుమినారా' అనే ప్రత్యేకమైన డిజైన్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. దాదాపు 1500 గంటల పాటు చేత్తో శ్రమించి ఈ దుస్తులపై డిజైన్ చేసినట్లు సమాచారం. వేల సంఖ్యలో క్రిస్టల్స్, ఎంబ్రాయిడరీ వర్క్‌తో శరీరంపై కాంతి కిరణాలు ప్రవహిస్తున్నట్లు ఉండేలా దీనిని రూపొందించారు.

మరోవైపు ఫ్రెంచ్ రివేరా వేదికపై కెమెరాలకు ఫోజులిస్తూ ఐశ్వర్యరాయ్ అందరినీ ఆకట్టుకున్నారు. భుజాల నుండి రెక్కల తరహాలో విస్తరించిన డిజైన్, ముదురు నీలి రంగు ఈ గౌన్‌కు మరింత లుక్ తెచ్చిపెట్టాయి. ఈ లుక్ కోసం స్టైలిస్ట్ మోహిత్ రాయ్, డిజైనర్ అమిత్ అగర్వాల్ కలిసి పనిచేశారు. దశాబ్దాలుగా గ్లోబల్ స్టేజ్‌పై ఐశ్వర్యరాయ్ ప్రదర్శిస్తున్న అద్భుతమైన కాంతిని, ఆమె వ్యక్తిత్వాన్ని గౌరవిస్తూ 'లుమినారా'ను డిజైన్ చేసినట్లు అమిత్ అగర్వాల్ తెలిపారు. ఈ అద్భుతమైన లుక్ చూసిన తర్వాత, ఫెస్టివల్ ముగింపు వేడుకలో ఐశ్వర్య ఎలాంటి డ్రెస్‌లో కనిపిస్తారా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'రౌడీ జనార్ధన' బిగ్ అప్‌డేట్



టాలీవుడ్ యువ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ జంటగా దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్ధన' సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. పవర్‌ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఈ మూవీ కోసం ఏకంగా ఇద్దరు క్రేజీ సంగీత దర్శకులు పని చేయనున్నట్లు సమాచారం.

పాటలకు 'యానిమల్', 'టాక్సిక్' చిత్రాలకు సంగీతం అందించిన విశాల్ మిశ్రా మ్యూజిక్ అందించనున్నట్లు తెలుస్తోంది. ఇక బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాధ్యతలను 'భ్రమయుగం' ఫేమ్ క్రిస్టో జేవియర్ చేపట్టనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇలా ఇద్దరు సూపర్ టాలెంటెడ్ సంగీత దర్శకులు ఒకే సినిమా కోసం పని చేయనున్నారనే వార్త ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ విడుదల చేసిన వీడియో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో 'రౌడీ జనార్ధన' సినిమాపై అభిమానుల్లో, సినీ లవర్స్ లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

## ఆదర్శకుటుంబంలో అతిథిగా?



వ్యక్తిగత జీవితంలోని ఒడిదుడుకుల కారణంగా దాదాపు మూడేళ్లుగా సినిమాలకు దూరమైంది తమిళ సొగసరి నివేదా పేతురాజ్. దుబాయ్‌కి చెందిన ఓ వ్యాపారవేత్తతో విఫల ప్రేమాయణం ఈ భామను మానసికంగా కుంగదీసిందని చెబుతారు. అందం, అభినయం కలబోసిన పాత్రల్లో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన ఈ భామ టాలీవుడ్‌లో పునరాగమనానికి సిద్ధమవుతున్నది. తాజా సమాచారం ప్రకారం వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆదర్శకుటుంబం' చిత్రంలో నివేదా పేతురాజ్ అతిథి పాత్రలో నటించనున్నట్లు తెలిసింది.

ఈ సినిమాలో కథానాయికగా శ్రీనిధి శెట్టి నటిస్తుండగా..కీలకమైన అతిథి పాత్రలో నివేదా పేతురాజ్ కనిపించనుందని సమాచారం. త్వరలో 'ఆదర్శకుటుంబం' సెట్స్‌లోకి ఈ తమిళందం అడుగుపెట్టబోతున్నదట. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను జోడించి తనదైన కామెడీ హంగులతో దర్శకుడు త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.